క్లుప్తంగా

అనధికార అమ్మకాలు చట్ట విరుద్ధం

కొండపి (సింగరాయకొండ): పొగాకు అనధికార అమ్మకాలు చట్ట విరుద్ధం అని రీజనల్ మేనేజర్ లక్ష్మణరావు అన్నారు. శుక్రవారం స్థానిక వేలం కేంద్రంలో వేలం జరుగుతున్న తీరును పరిశీలించి రైతులతో మాట్లాడారు. గరిష్ట ధర రూ. 299 కనిష్ట ధర రూ .205, సరాసరి ధర రూ. 247.67 పలికిందన్నారు.

వైఎస్సార్ సీపీలో చేరికలు



టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి ఆహ్వానిస్తున్న జెడ్పీటీసీ తిరుపతిరెడ్డి

వెలిగండ్ల: మండలంలోని జిళ్లెళ్లపాడులో వైఎస్సార్ సీపీలోకి చేరికలు కొనసాగుతున్నాయి. మండలంలోని జిళ్లెళ్లపాడులో టీడీపీకి చెందిన యర్రజర్ల విష్ణు, యర్ర గుంట్ల ఆదినారాయణ, యర్రగుంట్ల బాలయ్య, బాల చెన్నయ్య, సత్యం, చిరంజీవిలు శుక్రవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. జెడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పందువలో మల్లెల దావీదు కుటుంబం జెడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి సమక్షంలో టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. జాల్లపాలెంలో కత్తిమోషె టీడీపీని వీడి గుంటక తిరుపతిరెడ్డి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, సయ్యద్ హమీద్, జాళ్లపాలెం సర్పంచ్ శ్యామల కృష్ణారెడ్డి, యక్కంటి ఆదినారాయణ రెడ్డి కేలం అంకిరెడ్డి పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీని గెలిపించండి



వెలిగండ్లలో బైక్ ర్యాలీ

వెలిగండ్ల: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం కావాలని కోరుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో రాజీనామా చేసిన వలంటీర్లు శుక్రవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. జై జగన్ అంటూ నినాదాలు ఇస్తూ ర్యాలీ నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణయాదవ్, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి బాస్కర్ రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి, మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ పొల్లా సుబ్రమణ్యం, సర్పంచ్ టి.సురేష్‌బాబు, మండల కోఆప్షన్ సభ్యులు సయ్యద్ హమీద్, వైఎస్సార్ సీపీ నాయకులు వై నాగూర్‌యాదవ్, యెలికె రమణయ్య, యర్రంరెడ్డి సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

పొగాకు సరాసరి రూ. 253.49



టంగుటూరులో వేలం నిర్వహిస్తున్న నిర్వహణాధికారి శ్రీనివాసరావు

టంగుటూరు: స్థానిక పొగాకు వేలం కేంద్రం పరిధిలో శుక్రవారం జరిగిన వేలంలో పొగాకు సరాసరి రూ. 253.49 పలికింది. చిరుకూరపాడు, పంగులూరివారిపాలెం గ్రామాలకి చెందిన రైతులు 1015 బేళ్లను వేలాని తీసుకురాగా వాటిలో 932 కొనుగోలు జరిగగా, 83 బేళ్ల తిరస్కరణ జరిగాయి. గరిష్ట ధర రూ. 299 కాగా, కనిష్ట ధర రూ. 205 పలకగా, సరాసరి రూ. 253. 49 ధర పలికింది. ఈ వేలంలో మొత్తం 36 మంది వ్యాపారులు పాల్గొన్నారని వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు.

అభివృద్ధి ఏంటో చేసి చూపిస్తా..



పెరిదేపిలో అభివాదం చేస్తున్న మంత్రి



లక్ష్మక్కపాలెంలో మాట్లాడుతున్న మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్

కొండపి (సింగరాయకొండ): ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి ఏంటో చేసి చూపిస్తానని కొండపి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి ఆదిమూలపు సురేష్ అన్నారు. కొండపి మండలం పెరిదేపిలో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా పెరిదేపి నాయకులు మోపర్తి నారాయణ ఆధ్వర్యంలో అభిమానులు మంత్రి సురేష్‌కు ఘన స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్తానని తెలపారు. ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి విద్యావంతుడు, సౌమ్యుడు, మేధావి ప్రజలకు ఇచ్చిన మాట తీర్చేవరకు పట్టువీడని విక్రమార్కుడు వలే ఉంటాడని తెలిపారు. కొండపి మండల కన్వీనర్ ఆరికట్ల కోటిలింగయ్య, జేసీఎస్ కన్వీనర్ గొట్టిపాటి మురళి, వేముల రమేష్, వెంకటాద్రి రెడ్డి పాల్గొన్నారు.



పాల్గొన్న ప్రజలు

వైఎస్సార్ సీపీని గెలిస్తేనే సంక్షేమ పథకాలు

టంగుటూరు: సంక్షేమ పథకాలు మళ్లీ అందాలంటే వైఎస్సార్ సీపీని గెలిపించాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కొండపి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. మండలంలోని పొందూరు పంచాయతీ పరిధిలోని లక్ష్మక్కపాలెంలో మాటా మంత్రి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ముందుగా గ్రామంలోని చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు ఆచరించి, బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. మంత్రి మాట్లాడుతూ చంద్రబాబు అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలు నిలిపివేస్తారన్నారు. పేద ప్రజల బతుకులు మెరుగుపడాలంటే సీఎంగా జగనన్నను చేసుకోవాలని తనతో పాటు, ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిని గెలిపించాలని కోరారు. టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి బూటకపు, మోసపూరిత హామీలను నమ్మొద్దన్నారు. స్వామి రెండు సార్లు ఎమ్మెల్యేగా ఉన్నా నియోజకవర్గం అభివృద్ధి చెందలేదన్నారు. జెడ్పీటీసీ మన్నం అరుణకుమారి, ఏలూరి వంశి, పమిడి సుబ్బానాయుడు, వేజండ్ల సుబ్బారావు, పరిటాల చక్రపాణి, తదితరులు పాల్గొన్నారు.

మా నాన్నను గెలిపించండి

కొండపి (సింగరాయకొండ): మా నాన్నకు ఒక్క అవకాశం ఇచ్చి కొండపి నియోజకవర్గ అభివృద్ధికి మీ వంతుగా సహకరించాలని మంత్రి సురేష్ కుమార్తె ప్రిస్టి కోరారు. కొండపిలో శుక్రవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన తండ్రి కొండపి ఇన్‌చార్జిగా బాధ్యతలు స్వీకరించిన నాలుగు నెలల కాలంలోనే నియోజకవర్గంలోని పలు సమస్యలు పరిష్కరించారని వివరించారు. నాలుగు నెలల కాలంలో ఎంతో అభివృద్ధి చేసి పెండింగ్‌లో ఉన్న పలు సమస్యలను పరిష్కరించారని, ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తారని భరోసా ఇచ్చారు. రానున్న ఎన్నికల్లో కొండపి అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్, ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మండల కన్వీనర్ ఆరికట్ల కోటిలింగయ్య, జేసీఎస్ కన్వీనర్ గొట్టిపాటి మురళి, ఆరికట్ల హరినారాయణ, వసంత్, కొర్నేలు, ప్రేమ్ కుమార్, సుబ్బారావు, శ్రీను, మహేష్, మధు, వేణు, పెంచల్ రెడ్డి, ప్రవీణ్ పాల్గొన్నారు.



ప్రచారంలో ఇస్త్రీ చేస్తున్న ప్రిస్టి



ప్రిస్టి ని సన్మానిస్తున్న మహిళలు

సురేష్, చెవిరెడ్డిలను గెలిపించుకుందాం

టంగుటూరు: సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై రెండు ఓట్లు వేసి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డిలను గెలిపించి దళితుల సత్తా చాటుదామని దళిత సంఘాల ఐక్య వేదిక జాతీయ అధ్యక్షుడు చప్పిడి వెంగళరావు అన్నారు. టంగుటూరు అంబేడ్కర్ నగర్లో శుక్రవారం మాట్లాడారు. అంబేడ్కర్ రాజ్యాంగం కావాలంటే వైఎస్సార్ సీపీని గెలిపించుకోవాలన్నారు. జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు పత్రా బంగారం, చవల సురేష్, మేడికొండ విద్యాసాగర్, లక్కెపోగు వెంకట్రావు, రవి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే సంక్షేమ పథకాలు



వెదుళ్లచెరువులో ఎన్నికల ప్రచారంలో మాజీ సర్పంచ్ గుంటక రమణమ్మ



సీఎస్‌పురంలో ఇంటింటి ప్రచారంలో దద్దాల మంజుభార్గవి, పార్టీ మండల అధ్యక్షుడు, నాయకులు

సీఎస్‌పురం(పామూరు): సంక్షేమ పథకాలు తిరిగి కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం కావాలని వైఎస్సార్ సీపీ కనిగిరి అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ సతీమణి దద్దాల మంజు భార్గవి, ఏఎంసీ మాజీ చైర్మన్ వైఎం.సరితారెడ్డి, దద్దాల సోదరిలు వరలక్ష్మి, వరకుమారి, పుష్ప, శ్రీదేవి అన్నారు. మండలంలోని ఏకునాంపురం, చెర్లోపల్లి అరివేముల, చింతలపాలెం, డీటీపల్లి, ముళ్లపాడు గ్రామాల్లో శుక్రవారం పార్టీ మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, యూత్ మండల అధ్యక్షుడు బొర్రాజు రమణయ్య ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దద్దాల మంజుభార్గవి మాట్లాడుతూ నవరత్నాల పథకాలతో ప్రతి ఇంట్లో రూ.లక్ష మొదలుకుని రూ.10 లక్షల పైచిలుకు లబ్ధి జరిగిందన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలోనే పార్టీలకు అతీతంగా అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందాయన్నారు. ఫ్యాన్‌గుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యేగా దద్దాల నారాయణయాదవ్, ఎంపీగా డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మరో మారు జగన్‌మోహన్‌రెడ్డిని సీఎం చేయాలని ఓటర్లను కోరారు. జెడ్పీటీసీ మేకల శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, భూమిరెడ్డి ప్రభంజనా వెంకట రెడ్డి, పులి లక్ష్మి, పాలుగుళ్ల మల్లికార్జునరెడ్డి, ముత్యాల నారాయణరెడ్డి, ముడుమాల నారాయణరెడ్డి, కె.శ్రీనివాసులు, పులిమి ఆదినారాయణ, కె.పెద్ద అల్లూరయ్య, జి.ఈశ్వరరావు, కుక్కల తిరుపతయ్య, సర్పంచ్ రాధారుక్మిణమ్మ, మారంరెడ్డి ఆంజనేయ రెడ్డి, ఇండ్లా బాలయ్య, తోట శ్రీనివాసులు, రుస్సుం రఫీ, ఫకృద్దీన్, మన్నేపల్లి పెద్దన్న, వి.వర్మ, చోడా రవి చంద్రారెడ్డి, అంబాల సుబ్బారెడ్డి, వీరంరెడ్డి శ్రీనివాస రెడ్డి, కత్తులపల్లి రమణారెడ్డి, కుర్రా జయమ్మ, పులి మాల్యాద్రిరెడ్డి, రామచంద్రారెడ్డి, రామిరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం కావాలని ఎంపీపీ గాయం సావిత్రి అన్నారు. మండలంలోని వేములపాడు, తాడిచెట్లపల్లి గ్రామాల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైఎస్సార్ సీపీకి ఓటు వేసి ఎమ్మెల్యేగా దద్దాల నారాయణ యాదవ్, ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిలను గెలిపించాలని కోరారు. మాజీ ఎంపీపీ గాయంబలరామిరెడ్డి, రైతు సంఘ అధ్యక్షుడు శ్యామల సాంబిరెడ్డి, జిల్లా సేవాదళ్ కార్యదర్శి గుంటక రమణారెడ్డి, ఎస్సీ నాయకులు దేవయ్య. పంచాయతీ కన్వీనర్లు, పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

పీసీపల్లి: వైఎస్సార్ సీపీ విజయానికి ప్రతి ఒక్కరూ సైనికుల్లా కృషి చేయాలని పార్టీ మండల కన్వీనర్ బొర్రారెడ్డి, జెడ్పీటీసీ పెద్దిరెడ్డి లక్ష్మీకాంతం, ఓకేరెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బొర్రారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ సెంటర్‌లో, జెడ్పీటీసీ పెద్దిరెడ్డి లక్ష్మీకాంతం ఓకేరెడ్డి, సొసైటీ చైర్మన్ పోలు జయరామిరెడ్డి, రమణమ్మ ఆధ్వర్యంలో పెదయిర్లపాడు, అన్నపురెడ్డిపల్లి, దేశిరెడ్డిపల్లిలలో, ముద్దపాడులో మూలె నారాయణరెడ్డి, సర్పంచ్ రాజశేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో , గుదేవారిపాలెంలో ఎంపీటీసీ భూమిరెడ్డి కొండారెడ్డి, సర్పంచ్ దుంపా లక్ష్మణ్ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి వెళ్లి సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన కొనసాగాలంటే వైఎస్సార్ సీపీని మళ్లీ అధికారంలోకి తీసుకురావాలని కోరారు.



చిలంకూరు ఎస్సీకాలనీలో ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ, నాయకులు

వెలిగండ్ల: ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని వెదుళ్లచెరువు మాజీ సర్పంచ్ గుంటక రమణమ్మ అన్నారు. వెదుళ్లచెరువులో శుక్రవారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గంజి పరమేశ్వరరెడ్డి, గాలి సుబ్బరాయుడు, చెరుకుపల్లి రమణారెడ్డి, ముక్కు రమణారెడ్డి, కనిగిరి యూత్ లీడర్ గుంటక శ్రీకాంత్‌రెడ్డి, మాజీ సర్పంచ్ తగరం బర్నయ్య, జెండ్రపల్లి లాబాను, తగరం సురేష్ పాల్గొన్నారు.



పెదయిరర్లపాడులో ప్రచారం చేస్తున్న నేతలు



వేములపాడులో ప్రచారం చేస్తున్న నేతలు

పామూరు: పేదల సంక్షేమంకోసం సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి మరోమారు సీయం జగన్‌మోహన్‌రెడ్డికి పట్టం కట్టాలని ఎంపీపీ గంగసాని లక్ష్మి, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య అన్నారు. మండలంలోని చిలంకూరులో ఎంపీపీ గంగసాని లక్ష్మి, మోపాడులో జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్యలు శుక్రవారం రాత్రి ఇంటింటా ప్రచారం నిర్వహించి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలుచేస్తున్న పథకాలు వివరించారు. ఫ్యాన్‌గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా దద్దాల నారాయణయాదవ్, ఎంపీగా డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలను గెలిపించాలని కోరారు. గంధం భాస్కర్, పాలేటి ప్రేమ్‌కుమార్, కోటపాటి రవికుమార్‌రెడ్డి, సూరిపోగు మాల్యాద్రి, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఇంటింటా సంక్షేమ కాంతులు

- మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావు

సీఎస్‌పురం(పామూరు): అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలంటే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని మరోసారి ఆదరించాలని మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావు అన్నారు. మండలంలోని కోవిలంపాడు పంచాయతీలో శుక్రవారం రాత్రి సర్పంచ్ షేక్.ఖాదర్‌బీ బుజ్జి ఆధ్వర్యంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ శ్రేణులు ఇంటింటికి తిరుగుతూ సంక్షేమ పథకాల కరపత్రాలు పంపిణీచేశారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు మంజూరుచేస్తున్న ఘనత సీఎం జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. వైఎస్సాఆర్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణయాదవ్, ఎంపీ అభ్యర్థి డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలను ఫ్యాన్‌గుర్తుమీద ఓటువేసి అత్యదిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కదిరి ప్రకాశరావు, కదిరి పార్థసారది, జెడ్పీటీసీ మేకల శ్రీనివాసయాదవ్, వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, పాలుగుళ్ల మల్లికార్జునరెడ్డి, ముత్యాల భారతీనారాయణరెడ్డి, గోను చంద్రశేఖర్‌రెడ్డి, ఇర్లా వీరాంజనేయులు, ఇండ్లా బాలయ్య, యం.వి.నారాయణరెడ్డి, ఇరగని చలపతిరావు, జి.రంగారెడ్డి, వి.ప్రభాకర్, ఏలికా నాగేశ్వరరావు, రాజారత్నం, కె.అంకయ్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు.



కోవిలంపాడులో ప్రచారం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావు, నాయకులు

ఉపాధి కూలి రూ. 300 అందించాలి

టంగుటూరు: ప్రతి ఉపాధి హామీ కూలీకు రోజు వారి వేతనం రూ. 300 అందించే విధంగా పని చేయించాలను డ్వామా పీడీ అర్జునరావు అన్నారు. కొండపి నియోజకవర్గంలోని టంగుటూరు, సింగరాయకొండ, జరుగుమల్లి మండలాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఏపీడీ పాలేటి వెంకటస్వామి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సింగరాయకొండ మండలంలోని కలికివాయి గ్రామ పరిధిలో జరుగుతున్న పనులను పరిశీలించి అక్కడ కూలీలతో ఎంత కూలి వస్తుందని, కూలీలు చాలా తక్కువ వేతనం వస్తుందని తెలపగా, ప్రతి కూలీకు రూ. 280 తగ్గితే టీఏపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఉదయం 6 గంటలకు ఉపాధి హామీ సిబ్బంది హాజరు కావాలి, దగ్గర ఉండి పని చేయిచాలి, పని ప్రదేశాల్లో షెడ్లు, ప్రథమ చికిత్స కిట్లు, ఓఆర్ఎస్ క్యాకెట్లు ఏర్పాటు చేయాలని హెచ్చరించారు. అనంతరం టంగుటూరు, సింగరాయకొండ, జరుగుమల్లి మండలాల ఉపాధి హామీ కార్యాలయంలో రికార్డులు, రిజిస్టర్లు పరిశీలించారు. టంగుటూరు, సింగరాయకొండ, జరుగుమల్లి ఏపీఓలు సుభాషిణి, సుధాకర్, నాగరాజు, ఈసీలు, టీఏలు, సీఓలు, సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్నే మళ్లీ సీఎం కావాలి

కనిగిరి రూరల్: సంక్షేమ పథకాలు కొనసాగాలంటే సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం కావాలని వైఎస్సార్ సీపీ కనిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ సతీమణి, దద్దాల మంజు భార్గవి అన్నారు. మండలంలోని అలవలపాడు, లింగారెడ్డిపల్లి, కొత్తపల్లి, తక్కెళ్ల పాడు మండాది వారిపల్లి గ్రామాల్లో శుక్రవారం గడప గడపకు వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచారం జరిగింది. ఈ సందర్భంగా దద్దాల మంజు భార్గవి మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు పెద్ద పీట వేసినట్లు చెప్పారు. పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, జడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి,రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ లబ్ధిదారులంతా ఫ్యాను గుర్తుకు ఓటేసి, వేయించి దద్దాల నారాయణ యాదవ్‌ను ఎమ్మెల్యేగా, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఎంపీగా అత్యధిక మెజార్టీతో గెలిపించి జగనన్నను మళ్లీ సీఎం చేయాలని కోరారు. వైస్ ఎంపీపీ గాలిబోయిన ధనుంజయ్, ఏఎంసీ మాజీ చైర్మన్ వైఎం సరితారెడ్డి, సర్పంచ్‌లు పాతు రమణారెడ్డి, చిలంకూరు నాగార్జునరెడ్డి, మాజీ ఎంపీటీసీ మండాది కృష్ణారెడ్డి, కమతం రమణారెడ్డి, మాజీ సర్పంచ్ మల్లెల యాకోబు, చంద నర్సారెడ్డి, శెట్టిపల్లి సుబ్బారావు, సంగలి మహేంద్రారెడ్డి, నాగార్జునరెడ్డి, మల్లికార్జున, మన్యం కోటిరెడ్డి, మహేష్, మహేంద్రా, కూరాకు బాబుల్ రెడ్డి, సుబ్బారెడ్డి, చిన్న నారాయణ, చిలంకూరి బ్రహ్మయ్య, పత్తి సురేష్‌రెడ్డి, గాలిబోయిన వెంకటేశ్వర్లు, బ్రహ్మయ్య, ప్రసాద్, కొండారామ్మోహన్‌రెడ్డి, ఉండేల వెంకటేశ్వర్లు, వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.



ప్రచారంలో దద్దాల మంజు భార్గవి